జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు : 14







2 లో..

## కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం

# యూరియా యాప్‌ను ఎత్తివేయాలి

యూరియా మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది

రైతుల పేరుతో యూరియాను ఆన్లైన్లో బుకింగ్ చేస్తున్న మాఫియా

సర్వేల్ పిఎసిఎస్ గోడౌన్ ముందు ధర్నాకు దిగిన రైతులు



వార్త 2లో

# జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఫిబ్రవరి 20

(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లర్లు, వాణిజ్య బ్యాంకులు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అవసరమైన రంగాలలో క్రమ పద్ధతిలో జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా అతిపెద్ద జిల్లా అని, అనేకమంది నిరుపేదలకు వివిధ రంగాలలో సహకారం అవసరం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా విద్య, వైద్యం, సంక్షేమ రంగాలలో పేద ప్రజలకు సహకారం అందించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పరిశ్రమలు, రైస్ మిల్లులు, వాణిజ్య బ్యాంకుల వంటివి సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఒకే ప్రాంతంలో, కొన్ని రంగాలలో మాత్రమే పారిశ్రామిక సంస్థలు, ఇతరులు సి ఎస్ ఆర్ నిధులు అందజేయడం వల్ల ఒక ప్రాంతం మాత్రమే అభివృద్ధి ...మిగతా 2లో



# వైభవంగా రాజేష్ జన్మదిన వేడుకలు

## రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి

నందికొండ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారుడు రాజేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు,శుక్రవారం రాజేష్ పుట్టినరోజు సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ పదవ వార్డులో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.కౌన్సిలర్లు 9వ వార్డు ఈర్ల రామకృష్ణ,11వ వార్డు పగడాల నాగరాజు,రెండవ వార్డు నరేందర్,ఐదో వార్డు సాగర్ బాబు,నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారులు సుమన్,ఏడో వార్డు సలహాదారులు వెంకటేష్,ఒకటో వార్డు సలహాదారులు రాజగోపాల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బిన్నీ,పార్టీ మైనార్టీ నాయకులు ముజీబ్,రోషన్,కాశీం రాజేష్‌ను శాలువాలతో సత్కరించి,పూలమాలలు వేసి సమాజ సేవలో రాజేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ రాజేష్ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.రాజేష్ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# వార్డు మెంబర్ల శిక్షణ కార్యక్రమం

చిట్యాల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి);

చిట్యాల మండలం లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీలో ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు ఉరుమడ్ల రైతు వేదిక నందు శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసినది అనంతరము శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంపీ ఓ అనుముల కోటేష్, ట్రైనర్ యూసఫ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం

**బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ నూతన పాలకవర్గం శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టింది. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11.56 గంటలకు పదవి బాధ్యతలను చేపట్టారు.ఆయనతోపాటు వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ పాలకవర్గం సభ్యులు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,చెరుపల్లి ముత్యాలు,చిట్టిపోలు శ్రీదేవి కర్ణ సాగర్ బొంగరాల యేసు రాజు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, గౌహర్ జబీన్,ఎడవల్లి మేరీ రంజిత్ ప్రసాద్ నాయక్,బీఆర్ ఎస్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్ తదితరులు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి సిబ్బంది శాలువలతో సన్మానించి నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియా యాప్‌ను ఎత్తివేయాలి

**యూరియా మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది**

**రైతుల పేరుతో యూరియాను ఆన్లైన్లో బుకింగ్ చేస్తున్న మాఫియా**

**సర్వేల్ పిఎసిఎస్ గోడౌన్ ముందు ధర్నాకు దిగిన రైతులు**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి) : యూరియా యాప్ ను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని సర్వేల్ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నల్పరాజు స్వామి డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో సింగిల్ విండో గోదాము ముందు రైతులు యూరియా కోసం శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నల్పరాజు స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ తో రైతులు అనేక తిప్పలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా వరి నాట్లు వేసిన రైతులకు యూరియా లభించడం లేదని విమర్శించారు. చదువురాని పెద్ద ఫోన్లు లేని రైతులు యాప్ లో యూరియాను ఎలా బుక్ చేసుకుంటారని ప్రశ్నించారు. యూరియా యాప్ వలన యూరియా బస్తాలు మాఫియా చేతుల్లోకి వెళ్ళిపోతుందని ధ్వజమెత్తారు. యూరియా అవసరమున్న రైతులకు దొరకడం లేదని. ఇసుక మాఫియా లాగా యూరియా మాఫియా ఆన్లైన్లో బుకింగ్ చేసుకుంటూ యూరియాను బయట అధిక ధరలకు అమ్ముకుంటున్నారని విమర్శించారు. అసలైన రైతులకు యూరియా అందక వరి పంటలు నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ ను రద్దుచేసి నేరుగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా సందర్భంగా ఓ రైతు తీవ్ర ఆవేదనకు గురై యూరియా దొరకకుంటే ఆత్మహత్య శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

(మొదటి పేజీ తరువాయి)

చెందుతుందని, అలా కాకుండా ఒక క్రమ పద్ధతిలో అన్ని రంగాలలో సహకారం అందిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ విషయమై ఇటీవలే జిల్లా స్థాయిలో సి ఎస్ ఆర్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందించే ఆర్థిక సహాయానికై ఆ కమిటీ ఆమోదంతో అందిస్తే జిల్లా వ్యాప్తంగా అవసరమైన రంగాలలో, అవసరమైన చోట ఆర్థిక సహకారం అందుతుందని తెలిపారు. ఇందుకుగాను ఆయా పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలు, బ్యాంకర్లు, రైస్ మిల్లర్లు అంగీకరించడమే కాకుండా జిల్లా కలెక్టర్ చర్యకు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య బ్యాంకులు, రైస్ మిల్లర్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఇదివరకే సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై ఒక క్రమ పద్ధతిలో సిఎస్ఆర్ నిధులను వినియోగించడం ద్వారా జిల్లాలోని నలుమూలల ఉన్న విద్యా సంస్థలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంక్షేమ హాస్టల్లు, తదితర రంగాలలో సహకారం అందిస్తే పేద ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. జిల్లా అవసరాలకు అనుగుణంగా విద్య, వైద్య, తాగునీటి, పర్యావరణ,





గ్రామాభివృద్ధి రంగాల్లో ప్రాధాన్యతా ప్రాజెక్టులు ఎంపిక చేసి నిధులు వినియోగించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు,రైస్ మిల్లర్లు, బ్యాంకు నియంత్రణ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు..

**నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా: రాజాసింగ్**

**మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారన్న రాజాసింగ్**

**ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్**

**ఒవైసీ సోదరులపై రాజాసింగ్ ఆగ్రహం**

**హైదరాబాద్,**

మజ్లిస్ పార్టీ, ఒవైసీ సోదరులపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు 15 నిమిషాలు అడిగారు, కానీ నాకు ఐదు నిమిషాల సమయం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ మాట్లాడుతూ, తమకు 15 నిమిషాల సమయం ఇస్తే హిందువులు లేకుండా చేస్తానని అన్నారని మండిపడ్డారు.15 నిమిషాలు కాదు 15 గంటలు, 15 రోజులు, 15 నెలలు అవసరమైతే 15 సంవత్సరాలు ఇచ్చినా మీరేం చేయలేరని అన్నారు. మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారు మీరేం చేస్తారని మండిపడ్డారు. కానీ తమకు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని అన్నారు. తాను ఎక్కడకు రావాలో చెప్పాలని అన్నారు. నీ ప్రాంతానికి రావాలా, నీ ఇంటికి రావాలా, ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని అన్నారు. తనకు కత్తి, తుపాకీ ఏదీ వద్దని వ్యాఖ్యానించారు.

# అమిత్ షాపై వ్యాఖ్యలు.. సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

**ఢిల్లీ నుంచి వచ్చి నేరుగా సుల్తాన్‌పూర్ కోర్టుకు వెళ్లిన రాహుల్ గాంధీ**

**విచారణ నిమిత్తం రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్ వచ్చినట్లు యూపీ కాంగ్రెస్ చీఫ్ వెల్లడి**

**రాహుల్ గాంధీ రాక నేపథ్యంలో 'సత్యమేవ జయతే' పోస్టర్ల ఏర్పాటు**

**హైదరాబాద్,**

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరయ్యారు. గతంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు గాను పరువు నష్టం దావా వేశారు. తన స్టేట్‌మెంట్‌ను కోర్టులో నమోదు చేయడం కోసం ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి ఉదయం వచ్చి నేరుగా విచారణ కోసం సుల్తాన్‌పూర్ వెళ్లారు.పరువు నష్టం కేసులో కోర్టు విచారణ కోసం రాహుల్ గాంధీ సుల్తానాబాద్ వచ్చారని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ వెల్లడించారు. విచారణ కోసం వచ్చిన రాహుల్ గాంధీ, కోర్టు పని పూర్తి కాగానే ఢిల్లీకి తిరిగి వెళతారని తెలిపారు.

# రైతులు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## సంక్షేమ పథకాల లబ్ధి కోసం డిజిటల్ గుర్తింపు కార్డు కీలకం

## మండల వ్యవసాయ అధికారి పాలెం రజని

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజని ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్లు అన్నారు. శుక్రవారంమండలంలోని నల్లబండగూడెం, కొమరబండ, కాపుగళ్ళు, గుడిబండ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వారు సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు వంటి పథకాలతో పాటు ఇతర వ్యవసాయ అనుబంధ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రిజిస్ట్రేషన్ అవసరమని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనేది రైతులకు ప్రత్యేక నెంబర్‌తో కూడిన డిజిటల్ గుర్తింపు కార్డు లాంటిదని ఆమె వివరించారు. ఇది రైతు వివరాలను ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదు చేసి, భవిష్యత్‌లో అందించే సబ్సిడీలు, బీమా, ఆర్థిక సహాయం వంటి



సేవలను సులభంగా అందుకునేందుకు దోహదపడుతుందని చెప్పారు. అవసరమైన పత్రాలు ఇవే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్ఈ పత్రాలతో రైతులు తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల ద్వారా కూడా నమోదు ప్రక్రియ పూర్తిచేయవచ్చని తెలిపారు. గ్రామాల వారీ షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ జిపిఓలు, పంచాయతీ సెక్రటరీలు రైతులు పాల్గొన్నారు.

# శారాజి పేటలో డోర్ టు డోర్ లిటిల్ సర్వే




**ఆలేరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం ఆలేరు మండలంలోని శారాజపేట గ్రామంలో విద్యార్థులు డోర్ టు డోర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ ఇంటర్స్ ని గ్రూపులుగా విభజించి సర్వే చేయించారు. ఈ సర్వే చేయడం వల్ల ఇంటి యజమానులు వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలోని అందరూ కుటుంబ వివరాలను వాల్ ఇంటర్స్ కు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నల్లబోలు ముత్యాలు, ఉష చైతన్య నాజియా అక్షయ రాజా సాయి సౌమ్య శిరీష సౌమ్య వర్ష లక్ష్మణ్ బాలాజీ మనోజ్రామ్ చరణ్ గణేష్ శివ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే పరిష్కరిస్తా

## ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏడో వార్డు సుభాష్ నగర్ లో కాలనీవాసులు సమస్యలు ఉన్నాయని తెలపడంతో వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, నాయకులు తాళ్లపల్లి మహేష్, సతీష్ కుమార్, ఆలేటి అనిల్ ,వెంకటేశ్వర్లు ,నర్సింలు ,హనుమంతు, నాగరాజు ,భాష నవీన్ ,వికాస్, జలిల్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ ఉన్న కాంగ్రెస్ పార్టీకే పట్టం కడుతున్నారు

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేత్తని కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బెదిరిస్తూ తన దిక్కు ఓటు వేయడానికి మలుచుకుంటున్నాడని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో విలేకరి సమావేశంలో వారు మాట్లాడుతూ మెజారిటీ బిఆర్ఎస్ పార్టీకి వేరే పార్టీలకు ఉన్నప్పటికీ బెదిరింపులకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయాలని బలవంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటినుండి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఎలక్షన్లు జరపాలని సూచనలు ఇచ్చారు. సర్పంచ్ ఎలక్షన్లు మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పటికీ డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు పెట్టారని ప్రజలు గుర్తించారన్నారు. ఏ పార్టీ కార్యకర్తలు అయినా అభ్యర్థి కొరకు అహర్నిశలు కష్టపడి గెలిపించుకున్న వారిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చడం ఎంత దురదృష్టకరమన్నారు. ఎన్నికలు పెడితే డబ్బులు వృధా చేయకండి నామినేటివ్ పోస్టులు గా ఎలక్షన్లు జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రే వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ బ్రోచరూ ఆవిష్కరణ

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి

**ఆలేరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ బ్రోచర్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి 2026 ,2027 సంవత్సరానికి ప్రవేశాల కొరకు కళాశాల దోస్త్ కమిటీ తయారు చేసిన బ్రోచర్ ను శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రవేశాలకు ప్రధాన చార్యులు మరియు అధ్యాపక బృందం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని అభినందించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఆలేరు కళాశాలలో ప్రవేశానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ రాజారామ్, నందకుమార్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఉద్యోగుల భవనంలో జరుగుతున్న పనులను నిలిపివేసి గోడలను కూల్చాలి

నాంపల్లి, ఫిబ్రవరి,20(ప్రజా జ్యోతి):మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఉద్యోగ ఉపాధ్యాయులకు చెందిన(360)గజాల స్థలములో గత కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలుసుకొని అక్రమ నిర్మాణ పనులను పరిశీలించడానికి ఉద్యోగ ఉపాధ్యాయుల జిల్లా బాధ్యులు గేర నరసింహ, మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, సిలివేరు నారాయణ ఉద్యోగ ఉపాధ్యాయ తో కలిసి అక్కడికి రావడం జరిగిందని, అక్రమంగా జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న తరుణంలో పలువురు వ్యక్తులు వచ్చి ఉద్యోగ ఉపాధ్యాయుల పైన మా భూమి మీరెవరురా? అంటూ అసభ్య పదజాలంతో దూషించారని దాడికి ప్రయత్నించారని వారు తెలిపారు. తాము ఉద్యోగులమని ఉద్యోగ ఉపాధ్యాయుల భవనం ఈ గ్రామానికి అందరికీ సంబంధించిందని గత కొన్ని ఏళ్ల క్రితం ఉద్యోగ ఉపాధ్యాయులు కష్టపడి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర విరాళాలు సేకరించి కొన్న భూమిలో మీరు ఏ విధంగా అక్రమ నిర్మాణాలు చేపడతారని, మీరు నిజంగా భూమి మీదే అయితే ఎందుకు అక్రమంగా కట్టడాలు రాత్రిపూట మరియు సెలవు దినాల్లో చేపడుతున్నారని, వాస్తవంగా మీ భూమి అయితే పగటిపూట మాత్రమే పనులు జరిగించాలని, అలా కాకుండా దుర్మార్గంగా ఉద్యోగ ఉపాధ్యాయులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ, అక్రమ



నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని వారు హెచ్చరిక చేశారు. ఈ విషయమై గత వారం రోజుల క్రితం గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో పంచాయతీ నిర్వహించడం జరిగిందని, సర్పంచ్ మరియు గ్రామ సెక్రెటరీ ఎలాంటి కట్టడాలు కూడా ఇప్పటినుండి చేపట్టవద్దని పెద్ద మనుషుల సమక్షంలో చెప్పడం జరిగింది. అయినా లెక్క చేయకుండా రాత్రిపూట పనులు జరిగిస్తున్న వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని వారు ఉద్యోగుల భవనానికి మరియు గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా గతంలో కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారికి ఈ సమస్య విన్నవించడం జరిగిందని వారు కూడా పనులు నిలిపివేయాలని సదరు వ్యక్తులను ఆదేశించారని అయినా మీరేం చేస్తారో అని గర్వంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా ఉద్యోగుల మీద దౌర్జన్యంగా ప్రవర్తించిన ఈ వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నడిగూడెంలో ఇఫ్తార్ విందు .

నడిగూడెం,

మండల కేంద్రమైన నడిగూడెంలో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఆచరిస్తున్న ముస్లింలకు శుక్రవారం మక్కా మసీదులో నడిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రంజాన్ పవిత్ర మాస ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు మాజీ సర్పంచ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.



# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా...

## – మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## – మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా,ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి) తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.హాలియా మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ చింతల చంద్రారెడ్డి సర్వమత ప్రార్థనలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.చైర్మన్ ను కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సలహా సూచనలు పాటిస్తూ పట్టణ ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పారదర్శక పాలన అందిస్తూ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# ధనలక్ష్మి ది హత్య..? ఆత్మహత్య..?



నాంపల్లి,ఫిబ్రవరి,20(ప్రజా జ్యోతి):

మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన గోదాసు ధనలక్ష్మి తన అమ్మగారి ఇంట్లోగల బాత్రూంలో ఉరి వేసుకొని చనిపోయి కనిపించింది. ఆత్మహత్య చేసుకొని చనిపోయిందని భావించి పోలీసువారు దేవరకొండ మార్చురీకి తరలించి, నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కానీ నా బిడ్డది ఆత్మహత్య కాదు, ముమ్మాటికి హత్య అని ధనలక్ష్మి తల్లిదండ్రులు ఆందోళన చేపట్టి మృతదేహాన్నీ తీసుకోవడానికి నిరాకరించడంతో మృతదేహం దేవరకొండ మార్చురిలోనే ఉంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉండే మేకల యాదయ్య మూడోవ కుమార్తె ధనలక్ష్మి నీ ఇదే గ్రామానికి చెందిన గోదాసు యాదయ్య కుమారుడు రవి కి ఇచ్చి గత సంవత్సరం వివాహం జరిపించారు. అప్పటి నుండి వరకట్నం కోసం రవి ధనలక్ష్మి నీ తిడుతూ,కొడుతూ చిత్రహింసలు చేసేవాడని, పలుమార్లు ధనలక్ష్మి వారి కుటుంబ సభ్యులకు చెప్పుకుందని, తన బిడ్డని రవి వారి కుటుంబ సభ్యులు కొట్టి చంపి ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని తమకి నాయ్యం జరగాలంటూ ధనలక్ష్మి కుటుంబ సభ్యులు ఆరోపించారు.వీరి ఆరోపణలకు ఊతం ఇస్తూ ధనలక్ష్మి కుటుంబ సభ్యులు వెళ్లి రవి ఇంటిని పరిశీలించగా అక్కడ చెరిపిన రక్తపు మరకలు కనిపించడంతో పోలీసులకి సమాచారం అందించడంతో క్లూస్ టీం వచ్చి రక్తపు మరకలు ఉన్న దగ్గర నమూనాలను సేకరించారు.రవి, కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్టు విశ్వసనీయ సమాచారం. రవి ధనలక్ష్మి నీ వారి ఇంట్లోనే కొట్టి చంపి,ధనలక్ష్మి అమ్మగారి ఇంట్లో ఎవరు లేని సమయంలో తీసుకోవచ్చి బాత్రూమ్ లో ఊరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. అని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంలో నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి ని వివరణ కోరగా నేరస్థులు మా అదుపులోనే ఉన్నారు. వారిని శుక్రవారం రిమాండ్ కి తరలిస్తామని, పోస్ట్ మార్టం రిపోర్ట్, ఫోరెన్సిక్ రిపోర్ట్ బట్టి నేరస్థులకు శిక్ష పడేలా చూస్తామని అన్నారు

# ప్రభుత్వ సీలింగ్ భూమి లో నుంచి రహదారి వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

## సీలింగ్ భూమి నుంచి రహదారిని బంద్ చేయించిన రెవెన్యూ అధికారులు

## రోడ్డుకు అడ్డుగా కాలువ తవ్వి నోటీస్ బోర్డ్ నాటిన రెవెన్యూ అధికారులు






సంస్థాన్ నారాయణపురం,
ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ సీలింగ్ భూమి నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా వేసిన రోడ్డును తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లో జరిగింది. రాచకొండ లోని సర్వే నెంబర్ 43/4 లో ప్రభుత్వ సీలింగ్ భూమి 15 ఎకరాల 23 గుంటలు ఉన్నది. ఆ భూమిలో నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్ లోకి దర్జాగా రోడ్డు వేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు రోడ్డు కు అడ్డుగా కాలువను తవ్వి రోడ్డుని బందు చేయించారు. అక్కడే ఒక హెచ్చరిక బోర్డును సైతం నాటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ రోడ్డు లోని భూమిని ఆక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డును నాటారు.

ఆర్ ఐ పాండు వివరణ

మండల రెవెన్యూ అధికారి కట్ట పండు మాట్లాడుతూ ప్రభుత్వ సీలింగ్ భూమి లో నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా రోడ్డు వేశారని తెలిపారు. అందుకే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీలింగ్ భూమిలోకి ఎవరూ రాకుండా కాలువనుతోవి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో లాంచీ సెక్యూరిటీ గార్డు మృతి

## ఘటన స్థలాన్ని పరిశీలించిన పట్టణ ఎస్ఐ ముత్తయ్య

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**





నాగార్జునసాగర్ నందికొండ పట్టణ పరిధిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో జటావత్ నాగరాజు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారునాగర్జున సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం జటావత్ నాగరాజు 35 తెలంగాణ టూరిజం లాంచీ స్టేషన్‌లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు,శుక్రవారం మధ్యాహ్నం ఎర్ర చెరువు తండాలోని తన బంధువుల ఇంటికి భోజనానికి వెళ్లారు,భోజనం ముగించుకుని తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో శివ హోటల్ దాటిన తర్వాత పొట్టి చలమా ములమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్లలోకి దూసుకెళ్లడంతో,నాగరాజు అక్కడ ఉన్న మైలురాయిపై బలంగా పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు,ఈ ప్రమాదంలో నాగరాజు కడుపుకు మరియు శరీర ఇతర భాగాలకు తీవ్ర గాయాలైనట్లు వెల్లడించారు, మృతదేహాన్ని 108 వాహనంలో స్థానిక కమలా నెహ్రూ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు,మృతుని భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.ముత్తయ్య పేర్కొన్నారు. నాగరాజు పార్వతికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.చేతికి అందిన కొడుకు మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# కాంట్రాక్టర్ల అవినీతి లోపాలు.. అధికారుల నిర్లక్ష్యం

**చండూరు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**



నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఎఫ్ ఎస్ సి ఎస్ కోపరేటివ్ బ్యాంక్ లో కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చే ఎరువులు ప్రైవేట్ దుకాణదారులు మోసం చేసి ఎక్కువ రేటు తో అమ్ముతున్నారని, రైతులకు ఇబ్బందులు కలగకుండ ఉండడానికి ప్రభుత్వం గుర్తించి ఎఫ్ ఎస్ సి ఎస్ బ్యాంకు వద్ద గోదాం నిర్మాణం కొరకు సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు నూతన భవనం ఏర్పాటు పునాది లోపల(బరంతి) నాణ్యమైన మట్టిని నింపకుండా రోడ్లపై ఉండే పాత గోడల మట్టి, పెద్దపెద్ద బండరాళ్లతో కూడిన మట్టిని తీసుకువచ్చి అందులో నింపుతున్నారని, ఇలా చేస్తే తొందరగా కుంగిపోయే అవకాశం ఉన్నదని నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామ మాజీ సర్పంచ్, చండూరు కోపరేట్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నాతాల అంజిరెడ్డి డిమాండ్ చేశాడు. కాంట్రాక్టర్లు తక్కువ ఖర్చుతో దొరికే నాసిరకం, బండరాళ్లతో కూడిన మట్టితో డబ్బులను మిగిలిచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని,డి ఈ, ఏ ఈ ల పర్యవేక్షణ లోపించిందని చెప్పడంలో ఇదొక నిదర్శనమని ఆయన తెలిపాడు.రైతులకు శాశ్వతంగా ఉపయోగపడే గోదామును కాంట్రాక్టర్లు మోసం చేయొద్దని, నిర్మాణంలో ఎలాంటి లోపాలు ఉండదని తక్షణమే అందులో ఉన్న మట్టి పెద్ద బండ రాళ్ళను తొలగించాలని, తొలగించని పక్షంలో అధికారులపై,కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని తెలియజేయడం జరిగింది.








# మున్సిపల్ చైర్ పర్సన్ కు సన్మానం...



**హాలియా,ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ లను పట్టణములోని పలువురు రాజకీయ నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ సిబ్బంది పలు సంఘాల నాయకులు వారిని కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములో మౌలిక వసతుల మెరుగుదల పారిశుద్ధ్యం తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చేరుపల్లి ముత్యాలు,చిట్టిప్రోలు యాదగిరి,పిల్లి చంద్రకళ,నకరేకంటి సైదులు,మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి పురోహితులు మురళి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం



**ఎంపీడీవో యుగంధర్ రెడ్డి**

**మునుగోడు, ఫిబ్రవరి,20, (ప్రజా జ్యోతి)**

మునుగోడు అన్ని మండలంలోని నూతనంగా ఎన్నికైన (13) గ్రామపంచాయతీ వార్డు సభ్యులుపంచాయతీరాజ్ కమీషనర్, హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ ,నల్లగొండ ఆదేశానుసారము పంచాయతీ రాజ్ చట్టం, 2018 పై అవగాహన కల్పించుటకు ఓరియెంటేషన్ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ల తో నిర్వహించబడును.

# వై ఆర్ జి కేర్ సి ఎస్ సి ప్రాజెక్టులో ఉద్యోగ అవకాశం

**భువనగిరి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

భువనగిరి పట్టణ మరియు గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు అవకాశం

వై ఆర్ జి కేర్ సంస్థలోని సి ఎస్ సి ప్రాజెక్ట్‌లో భువనగిరి ప్రాంతంలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను.

పదవి–అవుట్‌రీచ్ వర్కర్

అర్హత–ఏదైనా డిగ్రీ (పాస్ / ఫెయిల్)

జీతభత్యాలు– ?10,000

ట్రావెల్ అలవెన్స్: ?3,000

అదనపు అర్హత

హెచ్ ఐ వి / ఎయిడ్స్, టి బి,వంటి ఆరోగ్య సంబంధిత అంశాలపై క్షేత్రస్థాయిలో పని చేయగలగాలి.

అప్లై చేయడానికి

మీ బయోడేటా ఫారం క్రింది లింక్‌లో పూర్తి చేయండి

ష్ట్రజూం://ఎఓ.శ్రీవ్/=+జూా=జు1062

చివరి తేదీ: 23-02-2026

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. గ్రామంలోని ఎనిమిదో వార్డులో దేవరకొండ పద్మ నాగరాజు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, సభావత్ రఘునాయక్, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, బల్గూరి శివసాగర్, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, నాయకులు చిలువేరి కృష్ణ ఎండి రహీం షరీఫ్, ముస్తఫా ఖాన్, గో గణేష్ సాగర్, కీ శెట్టి దశరథ ,గునిగంటి రాజు, సాయి, సాధిక్, ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు

## 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ లక్ష్మీ రెబల్ శ్రీనివాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)**

:ఇటీవల జరిగిన సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపించిన వార్డు ప్రజలకు నూతనంగా ఎన్నికైన ఆ వార్డు కౌన్సిలర్ వల్దాస్ లక్ష్మీ రెబల్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో పలువురు నాయకులు,కార్యకర్తలు వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 23వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ పిడమర్తి నాగరాజు డీఆర్, అబ్బాస్, ఈశ్వర్,రాజు, వెంకటేష్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ పెరిక కుల కౌన్సిలర్లకు జిల్లా కార్యవర్గం ఘన సన్మానం.

## ఇటీవల గెలుపొందిన మన కుల కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు & కార్యవర్గం.

## పోటీలో నిలిచి ఓడిన కౌన్సిలర్లకు భవిష్యత్తులో ఉన్నత పదవులు రావాలని కోరుకున్న జిల్లా కమిటీ





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెంది ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మున్సిపల్ కౌన్సిలర్లు తుణం కృష్ణ , కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర రావు ను సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు, గౌరవ అధ్యక్షుడు రామినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకట్ నారాయణ మరియు కార్యవర్గ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని కోరుకున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం కనుక, ఓడిపోయిన మన వారికి భవిష్యత్తులో మంచి పదవులు పొందాలని జిల్లా కార్యవర్గము ఆశాభావం వ్యక్తం చేసింది. అనంతరం పెరిక కుల సంఘం ప్రముఖ నాయకులు రామినేని సత్యనారాయణ నాయామకం పట్ల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా పెరిక సంఘం నాయకులు దొంగరి నాగేశ్వరరావు, పెరిక విద్యార్థి వసతి గృహం కోదాడ కోశాధికారి గుండు అనురాధ, జిల్లా పెరిక కుల సంఘం ఉపాధ్యక్షులు దొంగరి శ్రీనివాసరావు, సూర్యాపేట పట్టణ గౌరవ అధ్యక్షుడు బంధు వీరయ్య, సూర్యాపేట పట్టణ కోశాధికారి సోమిశెట్టి లింగయ్య, కోకాపేట భవన నిర్మాణ కమిటీ సభ్యులు తిపిరి శెట్టి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ముత్తినేని చంద్రశేఖర్, బాసాని వెంకన్న, భక్తలాపురం ఉపసర్పంచ్ యర్రంశెట్టి సైదయ్య, పెరిక కుల సంఘం జిల్లా నాయకులు తొగరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘ బందం భవనం నిర్మాణం కోసం భూమి పూజ

**మఠంపల్లి ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి)**



మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో మహిళా సమ భావన సంఘం భవనం నిర్మాణ కోసం భూమి పూజ కార్యక్రమం స్థానిక సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా మహిళ భవనం ఏర్పాటు చేసి సంఘాలు అన్ని ఒకచోట కూర్చొని సంఘాల యొక్క సమస్యలు వేదికగా చర్చించుకోవడం కోసం మహిళల యొక్క అభ్యున్నతిని పెంచటానికి ప్రజా ప్రభుత్వం ఈ యొక్క భవనాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నరేష్,మహిళా సంఘ బంధం అధ్యక్షురాలు,మరియు ఉపాధ్యాక్షరాలు,కార్యదర్శి, కోశాధికారి,బుక్ కీపర్లు, సంఘబంద సభ్యులు, వివిధ వార్డు నెంబర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య భవనాలతో మహిళల అభివృద్ధి

## సర్పంచ్ అరుణా దేశ్ పాండు

మఠంపల్లి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)

మహిళా సమైక్య భవనాలతో మహిళల అభివృద్ధి సాధ్యపడుతుందని మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా సర్పంచ్ బాణోతు అరుణా దేశ్ పాండు నాయక్ అన్నారు. గ్రామంలో శ్రీ శక్తి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శుక్రవారం అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహిళల ప్రయోజనాల దృష్ట్యా 10 లక్షల రూపాయలతో భావన నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని,గ్రామంలోని మహిళలందరూ ఒకే చోట సమా వేశాలు అభివృద్ధి పనులు చేసుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి జేతరాం,ఎపిఒ ఉమా,కార్యదర్శి నరేష్,విఓఏ శ్రీనివాస్,వార్డు సభ్యులు నాగేశ్వరరావు, బాలరాజు,లాలు,హాభి,రాజ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలపై ఫోకస్....

## -సర్పంచ్లకు కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత!
## -పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలు అరికట్టేందుకు చర్యలు
## -గర్భిణులు,చిన్నారులకు మేలు జరిగే అవకాశం

నిడమానూరు ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను సర్పంచ్లకు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీల పాలకవర్గాలు కొలువుదీరిన నేపథ్యంలో కొత్త కమిటీల ద్వారా పర్యవేక్షణ పెంచాలని నిర్ణయించింది. దీంతో అంగ న్వడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందనుంది. అలాగే సిబ్బంది సమయపాలన మెరుగుపడటంతో పాటు అక్రమాలకు చెక్ పడనుంది.

### -గాడిన పడేనా..

సర్పంచ్ పర్యవేక్షణతో అంగన్వాడీ కేంద్రాలు గాడిన పడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఆయా కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ, సీడీపీఓలు, సూపర్వైజర్లు పర్యవేక్షించాల్సి ఉంది. వీరిలో చాలా మంది కార్యాలయానికే పరిమితం కావడం.. చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడమే తప్పా ఎలాంటి ప్రయోజం లేకుండా పోతుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఆయా కేంద్రాల్లో చిన్నారులు లేకపోయినా సరుకులను లబ్దిదారులకు ఇచ్చినట్లుగా కొంత మంది నమోదు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ పర్యవేక్షణతో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కానుంది. ఇక్కడ చదివిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

### -11 మందితో కమిటీ..

అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు సంబంధించి 11 మందితో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్పర్సన్ గా అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా వ్యవహరి స్తారు. ఏఎన్ఎం, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. ఇందులో మున్సిపల్ పరిధిలోని కేంద్రాలను మినహాయించి.. గ్రామ పంచాయతీల్లోని కేంద్రాలకు సర్పంచ్లు చైర్మన్ గా ఉంటారు.

### -అక్రమాలకు చెక్..

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు ప్రతినెలా రూ. లక్షల విలువైన బాల మృతం, పాలు, గుడ్లు, బియ్యం, కందిపప్పు, తదితర పౌష్టికాహారం అందిస్తున్నారు. అయితే కొన్ని కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు సరుకులను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే సమయపాలన పాటించకపోవడం, కొంత మంది కేంద్రానికి రాకపోవడం హాజరు వేసుకొని ఇంటిబాట పట్టడం, సొంత పనుల్లో బిజీగా ఉండటం వంటి కారణాలతో కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కేంద్రాలకు చిన్నారులను తీసుకొచ్చే బాధ్యత టీచర్లు, ఆయాలకు ఉన్నప్పటికీ.. విస్మరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు చిన్నారులకు ఆటపాటలతో విద్య అందించాల్సి ఉండగా.. వారిని కూర్చోబెట్టి వెళ్లి పోతున్నారని తెలుస్తోంది. అదే విధంగా చిన్నారులకు ఇచ్చే మురుకులు, కోడిగుడ్లు సక్రమంగా అందించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద గర్భిణులు, బాలింతలతో పాటు మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు భోజనం పెట్టాల్సి ఉంటుంది. అయితే కొంత మంది టీచర్లు సరుకులను లబ్ధిదారుల ఇంటికి ఇవ్వడంతో.. వాటిని ఇంటిల్లిపాది వినియోగిస్తున్నారు. దీంతో గర్భిణులు, బాలింత లకు పౌష్టికాహారం అందడం లేదు. అయితే కొత్త కమిటీతో ఇలాంటి వాటికి చెక్ పడనుంది.

### -ఇంకా ఉత్తర్వులు అందలేదు:- ఐసిడిఎస్




### సూపర్వైజర్ సైదాబేగం, నిడమానూరు

అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించే బాధ్యతను సర్పంచ్ లకు అప్పగించిన సంబంధించిన విషయానికి ప్రభుత్వం నుంచి ఇంకా ఉత్తర్వులు అందలేదు. జీఓ రాగానే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. లబ్ధిదారులందరికీ పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపడుతున్నాం.

# నూతనకల్ మండల కేంద్రంలో కోతుల బెడదకు చెక్ ..సర్పంచ్ మల్లికార్జున్



నూతనకల్..ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మండల కేంద్రంలో కోతుల బెడదను తగ్గించే కార్యక్రమాన్ని శు క్రవారం చేపట్టారు. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో కోతుల సంచారం అధికమై ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. ఇళ్ల పైకప్పులపైకి ఎక్కడం, దుకాణాల ముందు ఉంచిన సరుకులను లాగేయడం, చిన్నారులను భయపెట్టడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు ప్రస్తావించిన ప్రధాన సమస్యలలో కోతుల బెడద ఒకటిగా నిలిచింది. అప్పట్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తన సొంత ఖర్చులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కోతులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా బాధ్యత. కోతుల బెడద పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగిస్తాం,” అని తెలిపారు. గ్రామస్థులు సర్పంచ్ చర్యలను అభినందిస్తూ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు పంచాయతీ కార్యదర్శి శర్మ కారోబార్ సంబయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

## - మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

హాలియా,ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)

నూతనంగా గెలిచిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సూచించారు.శుక్రవారం మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులు హైదరాబాదులో మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారంలో కౌన్సిలర్లు ముందుండి పని చేయాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,మందా నర్సిరెడ్డి, కుకడాల ఆంజనేయులు,మంద నరేందర్ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్,పెద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.




# భార్యా పిల్లల్ని వదిలి ఉరికి వేలాడిన తండ్రి

## బతుకు బరువెత్తి నిలువలేక ఉరివేసుకున్న కూలీ

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**

జీవిత భారాలు భరించలేక, కుటుంబ కలహాల కలవరంలో ఓ కూలీ తన ప్రాణాలు తీసుకున్న విషాద ఘటన కోదాడ పట్టణం లోని .గణేశ్‌నగర్‌లో శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆవేదన రేపింది. పట్టణ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండలం లక్కవరం గ్రామానికి చెందిన కుక్కల కృష్ణ (39) జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం కోదాడకు వలస వచ్చాడు. పట్టణంలోని గణేశ్‌నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే కుటుంబ సమస్యలు అతనిని లోలోపల కలచివేసినట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో తీవ్ర మనస్తాపానికి గురైన కృష్ణ, శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన నివాసంలోని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతసేపటి తర్వాత గుర్తించిన స్థానికులు పోలీసులకుసమాచారంఅందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జీవితం కోసం గ్రామాన్ని వదిలి పట్టణానికి వచ్చిన కృష్ణకు ఇక్కడ ఎదురైన ఒంటరితనం, కుటుంబ కలహాలు అతని మనసును మరింత ముంచేసినట్టుగా స్థానికులు చెబుతున్నారు. “ఎప్పుడూ తన పని చూసుకునే వాడు... ఇలాంటి నిర్ణయం తీసుకుంటాడని అనుకోలేదు” అంటూ పరిచయస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మృతునికి భార్యతో పాటు ఒక చిన్నారి పాప, బాబు ఉన్నారు. తండ్రి మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కుటుంబ పోషణ బాధ్యత భుజాలపై మోసిన వ్యక్తి ఇలా అకస్మాత్తుగా మృతిచెందడం స్థానికులను కలచివేసింది.మృతుడి సోదరి గొల్లపూడి కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ కే. శివశంకర్ తెలిపారు. కుటుంబ కలహాల కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.



# హెచ్చరికలేని మోరీల తవ్వకం

## నడిరోడ్డుపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, గుంతల్లో పడి వాహనదారులకు తీవ్ర గాయాలు

## ఒకరి పరిస్థితి విషమం

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం జరిగిందంటూ స్థానిక ప్రజల ఆగ్రహం



**తుంగతుర్తి, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో నీ ప్రధాన రహదారిపై సిరి ఫంక్షన్ హాల్ వద్ద మోరీల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ తవ్వకాలు చేపట్టాడు. అయితే పనుల సమయంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేదా భద్రతా సూచనలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. మొదటగా మండల పరిధిలోని రామన్నగూడెం తండాకి చెందిన గుగులోతు లచ్చిరాం, కొత్తగూడెం కు వెళ్తుండగా గుంతలో పడగా పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు చూసి వెంటనే ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం 108లో తీసుకువచ్చారు. విషయాన్ని ఎస్ఐ క్రాంతికుమార్ కు తెలియడంతో ఆస్పత్రికి వచ్చి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్ లో సూర్యాపేటకు తరలించారు. మరో వ్యక్తి వెంపటికి చెందిన సన్నాయిల శ్రీను గుంతలో పడి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.





# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

## నాగార్జునసాగర్‌లో జిల్లా ప్యానెల్ టీం తనిఖీలు

## పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు జిల్లా స్థాయి బృందం పర్యవేక్షణ

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను పెంచడం మరియు మౌలిక వసతులను మెరుగుపరచడమే ధ్యేయంగా జిల్లా స్థాయి ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం శుక్రవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ అభిరామేశ్వర



ఉన్నత పాఠశాల మోడల్ హై స్కూల్ లో కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించారు.ఈ సమావేశాల్లో భాగంగా పాఠశాలల్లో అకడమిక్ మరియు నాన్-అకడమిక్ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు,ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా విద్యార్థుల్లో చదవడం,రాయడం మరియు గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అమలు చేస్తున్న కార్యక్రమంపై ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు, గ్రంథాలయాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి చదివే అలవాటు పెంచాలని సూచించారు.పాఠశాలలోని ఫర్నిచర్ నిర్వహణ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును బృందం సభ్యులు స్వయంగా పరిశీలించి,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము మాట్లాడుతూ,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభ్యసన లోపాలను అధిగమించేలా చూడాలని కోరారు.జిల్లా పర్యవేక్షణ సభ్యులు వెంకట్ రామ్ నాయక్,ఇరుమాది పాపిరెడ్డి పాఠశాలల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషు,శ్రీనివాస్,వివిధ పాఠశాలల హెచ్.ఎంలు,ఉపాధ్యాయులు సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

# ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు..

**హైదరాబాద్,**

జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ కష్టకా లంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు. కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.